# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 26-03-2016**

వచ్చే నెలలో జరగనున్న గ్రూప్ 2 పరీక్షలను రెండు నెలల పాటు వాయిదా వేయాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు టి.ఎస్.పి.ఎస్.సీ చైర్మన్ ఘంటా చక్రపాణికి సూచించారు. గ్రూప్ 2 కేటగిరీలో మరిన్ని పోస్టులు పెంచే అవకాశం ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం 439 పోస్టుల భర్తీకోసం ఏప్రిల్ 24, 25 తేదీలలో పరీక్ష నిర్వహించడానికి టి.ఎస్.పి.ఎస్.సీ ఏర్పాట్లు చేస్తున్నది. అయితే మరిన్ని పోస్టులు కూడా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో వాటిని కూడ కలిపి అన్నింటికి ఒకేసారి పరీక్ష నిర్వహించాలని సిఎం నిర్ణయించారు.

ఏప్రిల్ 4న జరిగే కానిస్టేబుల్ పరీక్షను కూడా వాయిదా వేయాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. అదే రోజు ఆర్.ఆర్.బి. పరీక్ష కూడా ఉన్నందున నిరుద్యోగులు అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎస్సై రాతపరీక్షలో ఇంగ్లీషుకు వెయిటేజ్ ఉపసంహరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు.

ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, ఆర్.కృష్ణయ్య తదితరులు అసెంబ్లీలో ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా పై విషయాలను చర్చించి సిఎం నిర్ణయం తీసుకున్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**